నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
మంగళవారం | 14 మే 2024
పేజీలు 8

# దాడులతో ఓటమిని అంగీకరిస్తున్న బుగ్గన

- మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ
- ప్యాపిలి ఎస్సై జగదీశ్వర్‌రెడ్డి అత్యుత్సాహం
- పోలింగ్ కేంద్రం వద్ద ఉన్న మార్కెట్ యార్డు చైర్మెన్ రాజా నారాయణమూర్తి పై చెయ్యి చేసుకున్న ఎస్సై
- కొద్దిసేపు పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్త వాతావరణం
- పోలీసు అధికారులు జోక్యం చేసుకోవడంతో సర్దుకున్న వివాదం
- సమాచారం తెలుసుకొని సంఘటన ప్రాంతానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ
- అనవసరంగా మా వారి పై చెయ్యి చేసుకుంటే సహించమని హెచ్చరించిన కోట్ల సుజాతమ్మ

**డోన్, మేజర్‌న్యూస్:** ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్వగ్రామం బేతంచెర్లలోనే ప్రజల నుంచి వ్యతిరేకత స్పష్టంగా కనిపించడం వల్ల ఓడిపోతానన్న భయంతో దాడులకు తెగబడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ మిగతా 7లో


ఓట్ల ప్రక్రియను పరిశీలిస్తున్న కోట్ల సుజాతమ్మ


కర్నూలు నగరంలోని ఎన్ ఆర్ పేట శ్రీలక్ష్మి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వినియోగించుకున్న మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ కుటుంబం

కర్నూలు జిల్లాలో రాత్రి 10 గంటకు పోలింగ్ శాతం వివరాలు ఇలా వున్నాయి. ఇంకా తుది వివరాలు అందాల్సి వుంది. కర్నూలు పార్లమెంట్ (పాణ్యం నియోజకవర్గం మినహాయించి) 74.25 శాతంగా నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 74.17 శాతంలిగా ఉన్నట్లు వారు తెలిపారు.

**నియోజకవర్గాల వారీగా వివరాలు ఇలా వున్నాయి ..**

**కర్నూలు :** 64.24 శాతం
**పాణ్యం :** 73.62 శాతం
**పత్తికొండ :** 81.35 శాతం
**కోడుమూరు :** 72.68 శాతం
**ఎమ్మిగనూరు :** 81.71 శాతం
**మంత్రాలయం :** 78.89 శాతం
**ఆదోని :** 63.74 శాతం
**ఆలూరు :** 77.14 శాతం

- 2019తో పోలిస్తే పెరగనున్న పోలింగ్ శాతం
- ఓటెత్తిన మహిళా ఓటర్లు
- ఒక్కసారిగా చల్లబడ్డ వాతావరణం
- బేతంచెర్లలో స్వతంత్ర అభ్యర్థి పిఎన్.బాబు వాహనాన్ని ధ్వంసం చేసిన వైకాపా శ్రేణులు
- కర్నూలులోనూ వైకాపా శ్రేణుల హల్‌చల్
- కర్నూలులో గుంపులు గుంపులుగా తిరిగిన వైకాపా నేతలు
- తెదేపా కార్యకర్తల పై దాడులకు తెగింపు
- పలుచోట్ల మొరాయించిన ఇవిఎంలు
- విజయం మాదంటే మాదంటున్న వైకాపా,తెదేపా
- పెరిగిన ఓట్ల శాతం తమకే అనుకూలమంటూ ప్రకటనలు
- ఓటేసిన ప్రముఖులు


గాంధీ మెమోరియల్ హై స్కూల్ స్టేషన్లో ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్.సృజన


ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధురాలు

**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :** సార్వత్రిక ఎన్నికల్లో కీలక ఘట్టం ముగిసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చిన్నా చితకా సంఘటనలు మినహా శాంతిభద్రతలకు విఘాతం కలగకపోవడంతో జనం ఊపిరి పీల్చుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద మహిళలు, వృద్ధులు క్యూ కట్టారు. గతంలో కంటే వీరు ఎక్కువగా పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారు. ఇది తమకు అనుకూలమంటే, తమకు అనుకూలమని వైకాపా, తెదేపా చెప్పుకున్నాయి. విజయం తమదంటే తమదంటూ ప్రకటించుకున్నాయి. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ కేంద్రాలకు ఓటెత్తిన ఓటర్లు ఆ తర్వాత నెమ్మదించారు. 4 గంటల తర్వాత తిరిగి పోలింగ్ శాతం పెరిగింది. ఉదయం ఊపు చూసి ఉమ్మడి జిల్లాలో పోలింగ్ శాతం 80 నుండి 85 శాతం దాటుతుందని అంచనా వేశారు. మిగతా 2లో


సిల్వర్ జూబ్లీ కళాశాల ఆవరణలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న డిఐజి విజయరావు దంపతులు

## ప్రశాంతంగా పోలింగ్..

# ఇవిఎంల్లో అభ్యర్థుల భవిష్యత్తు


సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రాంగణంలోని పోలింగ్ స్టేషన్లో ఓటు హక్కు ఉన్న జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య దంపతులు


ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన వృద్ధునికి సహాయం చేస్తున్న పోలీస్




కర్నూలు నగర మున్సిపల్ హై స్కూల్ పోలీస్ స్టేషన్లో ఓటు హక్కు వినియోగించుకున్న కేఎంసీ కమిషనర్ దంపతులు

## నంద్యాల జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్

- ఉదయం నుంచి బారులు తీరిన ఓటర్లు
- అక్కడక్కడ స్వల్ప ఘటనలు
- చరిత్ర తిరగరాసిన ఓటర్లు
- బేతంచెర్లలో ఉద్రిక్తత


6లో
నంద్యాలలో ఉద్రిక్తత ఘటన దృశ్యం

## చెదురు మొదురు ఘటనలు మినహా.. ఎన్నికలు ప్రశాంతం

- పోలింగ్ కేంద్రాల వద్ద టీడీపీ,వైసీపీ నాయకుల పరస్పర దాడులు
- మిన్నకుండిపోయిన పోలీసులు
- పాతబస్తీలో ఉదయం నుంచి గొడవలే


దాడిలో గాయపడిన అర్జున్


6లో
సిల్వర్ జూబ్లీ కళాశాల వద్ద టీడీపీ నాయకులపై వైసీపీ నాయకుల దాడి

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- పోలింగ్‌కు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా, విజయవంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన పేర్కొన్నారు.సోమవారం మిగతా 6లో


జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

## స్వతంత్ర అభ్యర్థి పై దాడి

వార్త 6లో

## ప్రశాంతంగా పోలింగ్

వార్త 5లో

# ప్రశాంతంగా పోలింగ్..ఇవిఎంల్లో అభ్యర్థుల భవిష్యత్తు



ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన వృద్ధురాలు



తస్సాదియ్యా నేను ఓటు వేశా అంటున్న యువతులు



కర్నూలు నగరంలో ఓటు వేసేందుకు క్యూ కట్టిన ఓటర్లు



కాలికి గాయమైన ఓటు వేయాల్సిందేనంటూ పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేసిన వృద్ధుడు

(మొదటి పేజి తరువాయి)

అయితే, సగటున 75 శాతం మించేట్లు కనిపించలేదు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండు పార్లమెంట్, 14 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగాయి. 34,43,870 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవలసి ఉంది. ఉమ్మడి జిల్లాలో 3,915 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. నంద్యాల జిల్లాలో పోలింగ్ కేంద్రాలకు జనం పోటెత్తగా, కర్నూలు జిల్లాలో సాధారణంగా కనిపించింది. సోమవారం సాయంత్రం 5 గంటల ముగిసే సమయానికి నంద్యాల జిల్లాలో సగటున 71.54 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా, కర్నూలు జిల్లాలో ఇది 64.55 శాతంగా ఉంది. సాయంకాలం 6 గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉండడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలైన ఓట్ల శాతం అందేందుకు సోమవారం అర్థరాత్రి దాటవచ్చని భావిస్తున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ముఖ్యంగా కర్నూలు, నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు లాంటి పట్టణాల్లో చివరి ఓటు పూర్తయ్యేవరకు రాత్రి 11 గంటలు దాటుతుందని అంచనా వేస్తున్నారు. సోమవారం తెల్లవారుజాము నుండి వర్షం ప్రారంభం కావడంతో పోలింగ్‌కు ఇబ్బంది కలుగుతుందని భావించినా సరిగ్గా పోలింగ్ ప్రారంభమయ్యే సమయానికి వర్షం తగ్గిపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వర్షం తగ్గిన వెంటనే పోలింగ్ కేంద్రాలకు జనం పోటెత్తారు. గత నాలుగు రోజులుగా ఎండ తీవ్రత అధికంగా ఉండడం పోలింగ్ శాతంపై ప్రభావం చూపించే అవకాశం ఉందని భావించినా ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. అయితే 2014, 2019 ఎన్నికలతో పోలిస్తే పోలింగ్ శాతం పెరిగినా అంత ఆశాజనకంగా కనిపించలేదు. 2019 ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సాయంత్రం 5 గంటల వరకే సమయం ఉండగా, వేసవి తీవ్రత కారణంగా 2024 ఎన్నికల్లో దాన్ని 6 గంటల వరకు పెంచారు. దీంతో కొంత శాతం పెరిగే అవకాశం కనిపిస్తోంది. కర్నూలు, నంద్యాల, ఆదోని లాంటి పట్టణాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా పెద్దగా మార్పు కనిపించలేదు.

**కర్నూలు జిల్లాలో 64.55 శాతం పోలింగ్ :** సోమవారం సాయంత్రం 5 గంటల సమయానికి కర్నూలు జిల్లాలో 64.55 శాతం ఓట్లు పోల్ అయ్యాయి. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో 58.15శాతం (2014లో 58.27శాతం, 2019లో 59.53 శాతం), పాణ్యంలో 67.02శాతం (2014లో 71.74 శాతం, 2019లో 74.41శాతం), పత్తికొండలో 67.8శాతం (2014లో 78.80శాతం, 2019లో 83.97శాతం) , కోడుమూరులో 63.14శాతం (2014లో 74.56శాతం, 2019లో 78.77శాతం), ఎమ్మిగనూరులో 68.48శాతం (2014లో 74.47శాతం, 2019లో 79.15శాతం), మంత్రాలయంలో 65.78శాతం (2014లో 78.02శాతం, 84.98శాతం) ఆదోనిలో 59.35శాతం ( 2014లో 65.28శాతం, 2019లో 65.31 శాతం) ఆలూరులో 67.27 శాతం (2014లో 75.97శాతం, 2019లో 79.91శాతం) ఓట్లు పోలయ్యాయి.

**నంద్యాల జిల్లాలో 71.54 శాతం పోలింగ్ :** నంద్యాల జిల్లాలో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 71.13 శాతం (2014లో 78.31, 2019 లొఓ 84.26శాతం), బనగానపల్లెలో 70.83 శాతం (2014లో 82.46 శాతం, 2019లో 80.48శాతం) డోన్‌లో 78.84శాతం (2014లో 73.34శాతం, 2019లో 78.94 శాతం), నందికొట్కూరులో 67.24శాతం (2014లో 78.30 శాతం, 2019లో 86.98 శాతం), నంద్యాలలో 68.41శాతం (2014లో 71.38శాతం, 2019లో 76.81 శాతం), శ్రీశైలం నియోజకవర్గంలో 71.54 శాతం ఓట్లు (2014లో 80.67శాతం, 2019లో 82.54శాతం) నమోదయ్యాయి.

**ఇవిఎంల్లో అభ్యర్థుల భవిష్యత్తు: స్వల్పంగా పెరిగిన ఓట్ల శాతంపై నమ్మకాలు :** సార్వత్రిక ఎన్నికల్లో కీలక ఘట్టం ముగియడంతో అభ్యర్థుల భవిష్యత్తు ఇవిఎంల్లోకి చేరింది. జూన్ 4వ తేదీన ఓటరు దేవుడి తీర్పు వెల్లడవుతుంది. అంత వరకు ఉత్కంఠభరితమైన పరిస్థితిని అనుభవించకతప్పదు. ఉమ్మడి జిల్లాలో ఓటింగ్ శాతం కొంత మేర పెరిగిన నేపథ్యంలో అభ్యర్థులు ఎవరికి వారు ఇది తమకే లాభిస్తుందని అంచనా వేసుకుంటున్నారు. సోమవారం ఉదయం నుండి వృద్ధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పోలింగ్ స్టేషన్ల వద్ద కనిపించడాన్ని అధికార వైకాపా, ప్రతిపక్ష తెదేపా ఇది తమను అందలం ఎక్కిస్తుందని అంచనా వేసుకుంటున్నారు. ప్రజల తీర్పు తమకు అనుకూలంగా ఉండబోతోందని అధికార వైకాపా నాయకులు చెబుతోండగా, తమ సూపర్‌సిక్స్ ఫలితంగా ఓటర్లు పోలింగ్ స్టేషన్లకు ఓటెత్తారని ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ పరిస్థితిని తనకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నం చేశారు. పోలింగ్ సందర్భంగా అధికారులు తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ వైకాపా శ్రేణులు అల్లరి చేసే ప్రయత్నం చేయడం చెప్పుకోతగ్గ పరిణామం. కర్నూలు నగరంలోని సిల్వర్ జుబ్లీ కళాశాలలోని ఒక పోలింగ్ స్టేషన్లో ఒక వృద్ధురాలు తాను ఫ్యాన్ గుర్తుకు ఓటేయమంటే తనకు సహకరించడానికి వచ్చిన పోలింగ్ అధికారి సైకిల్ గుర్తు పై ఓటు వేశారంటూ ఆరోపించారు. అలాగే ఆదోని నియోజకవర్గంలోనూ ఇలాంటి పరిస్థితి ఎదురైంది. కీలకమైన ఓటింగ్ పూర్తయిన నేపథ్యంలో ఆయా రాజకీయపార్టీలు పోలింగ్ సరళిని అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే వివిధ సర్వే సంస్థలు ఫలితాలను అంచనా వేసే పనిలో నిమగ్నం కాగా, రేపటి నుండి బెట్టింగ్‌లు ప్రారంభం అవుతాయని భావిస్తున్నారు. 2019 ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికల ఫలితాలపై ఉత్కంట నెలకొన్న నేపథ్యంలో బెట్టింగ్‌లు పెద్ద ఎత్తున ఉండవచ్చని భావిస్తున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చేందుకు చాలా సమయం ఉన్న కారణంగా కోట్ల రూపాయల బెట్టింగ్‌లు జరుగుతాయని అంచనా వేస్తున్నారు.

**ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు :** కర్నూలు రేంజ్ డిఐజి విజయారావు, మాజీ రాజ్యసభ సభ్యుడు టి.జి.వెంకటేష్ , రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, డోన్ వైకాపా అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్, కేంద్ర రైల్వేశాఖ మాజీ సహాయ మంత్రి, డోన్ తెదేపా అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, కర్నూలు మేయర్, పార్లమెంట్ వైకాపా అభ్యర్థి బివై రామయ్య, కర్నూలు జిల్లా కలెక్టర్ సృజన, జాయింట్ కలెక్టర్ మౌర్య, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ, నంద్యాల కలెక్టర్ శ్రీనివాసులు, కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, నంద్యాల ఎస్పీ రఘువీర్‌రెడ్డి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, సీనియర్ నేతలు కెఇ కృష్ణమూర్తి, ఎస్వీ సుబ్బారెడ్డి, విధానసభ మాజీ చైర్మన్, నంద్యాల తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్‌ఎండి ఫరూక్ తదితరులు ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో ఉన్నారు.

**పలుచోట్ల మొరాయించిన ఇవిఎంలు :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావలసి ఉండగా, జిల్లా కేంద్రమైన కర్నూలు నగరంలో పలు చోట్ల ఇవిఎంలు మొరాయించినట్లు వార్తలు వచ్చాయి. అలాగే నంద్యాల నగరంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఉదయ, 7 గంటలకే పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు రెండు గంటలు వేచి చూడాల్సి వచ్చింది. ఒక పోలింగ్ కేంద్రంలో సిబ్బంది అంతా అల్పాహారం చేసేందుకు ఒకేసారి వెళ్లడంలో పోలింగ్ 15 నిముషాలు ఆగింది.



పంచలింగాల గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు



ఓటు హక్కు వినియోగించుకున్న కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పీ జీ రాంపుల్లయ్య యాదవ్



ఓటు హక్కు వినియోగించుకున్న టీజీ .భరత్



ఓటు హక్కు వినియోగించుకున్న కర్నూల్ పార్లమెంట్ వైకాపా అభ్యర్థి బివై రామయ్య



కర్నూలు నగరంలో ఓటు హక్కు వినియోగించుకున్న వైకాపా అభ్యర్థి ఇంతియాజ్ భాష, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి



ఓటు హక్కును కుటుంబ సభ్యులతో కలసి వినియోగించుకున్న కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్



25వ వార్డులో ఓటు హక్కు వినియోగించుకున్న వైకాపా కర్నూలు జిల్లా అధ్యక్షురాలు సిస్రా సత్యనారాయణమ్మ



ఓటు హక్కు వినియోగించుకున్న పాణ్యం తెదేపా అభ్యర్థి గౌరు చరిత



పాణ్యం నియోజకవర్గం కల్లూరు లోని కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆవరణలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న నంద్యాల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జే లక్ష్మీనరసింహ యాదవ్

## క్రిష్ణగిరి మండలంలో భారీగా పోలింగ్ శాతం నమోదు

క్రిష్ణగిరి మేజర్‌న్యూస్ :

క్రిష్ణగిరి మండలంలో మొత్తం 40 పోలింగ్ కేంద్రాలలో 6 గంటలకు 70 శాతం నమోదు కాగ 8 పోలింగ్ కేంద్రాలలో ఇంకా పోలింగ్ కొనసాగుతూనే ఉంది. ముందుగా క్రిష్ణగిరి మండ లంలో ఉదయం నుండే బారులు తీరి తమ ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకున్నారు. మండలం మొత్తం మీద 36వేల 755 మంది ఓటర్లు ఉన్నారు.





అక్కడక్కడ చిదురుముదురు సంఘటనలు మినహా భారీగా పోలింగ్ నమోదు కానున్నది. క్రిష్ణగిరి ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకట రామిరెడ్డి పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. అలాగే కటారుకొండ గ్రామంలో పత్తికొండ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.యి శ్యాంకుమార్ ఎన్నికల సరళిని పరిశీలించారు. ఆలంకొండ గ్రామంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి పోలింగ్ సరళిని పరిశీతించారు.

# మండలంలో ప్రశాంతంగా పోలింగ్


గాయమైన వ్యక్తిని భుజాల మీద చేయి వేసి పోలింగ్ కేంద్రం వద్దకు తీసుకొస్తున్న దృశ్యం

**కౌతాళం, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు సోమవారం కౌతాళం మండలంలో ప్రశాంతంగా జరిగాయి. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకున్న పోలీసుశాఖ చర్యలు చేపట్టింది. మండలకేంద్రమైన కౌతాళంలో 80.5 శాతంగా ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. 9397 మంది ఓటర్లకు గానూ 7407 ఓట్లు పోలయ్యాయి. ఇందులో పురుషులు 3,649, స్త్రీలు 3,759 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకపోవడంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

**– పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ప్రదీప్‌రెడ్డి**

కౌతాళంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను వైసీపీ నాయకులు ప్రదీప్‌రెడ్డి పరిశీలించారు. ఓటింగ్ సరళి, ఓటింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**– నాలుగు గ్రామాల్లో అర్ధరాత్రి వరకు పోలింగ్....**

మండలంలోని ఎరిగేరి, ఉరుకుంద, గుడికంబాలి, గోతులదొడ్డి గ్రామాల్లో సోమవారం అర్ధరాత్రి వరకు పోలింగ్ కొనసాగే అవకాశం ఉంది. ఆ గ్రామాల్లో ఈవీఎం మిషన్లలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఆలస్యంగా ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యింది. దీంతో ఆ పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచి ఓటర్లు బారులు తీరారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల అధికారులు, పోలింగ్


పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న వైసీపీ యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి

సిబ్బంది ఓటింగ్ ప్రక్రియ జరిగేలా చర్యలు చేపట్టారు. సోమవారం అర్ధరాత్రి వరకు ఓటింగ్ కొనసాగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పోలీసుశాఖ చర్యలు తీసుకుంది : ఎస్ఐ**

కౌతాళం మండలంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీసుశాఖ అన్ని చర్యలు తీసుకున్నట్లు ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద గట్టి పోలీస్‌బందోబస్తును ఏర్పాటు చేశామని చెప్పారు. ఓటర్లు నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకున్నారన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. వర్షం పడడంతో ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద షామియానాలు ఏర్పాటు చేసి ఓటర్లు తడకుండా ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పోలీసుశాఖ, ఎన్నికల అధికారుల సహకారంతో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఆయన చెప్పారు. అందరి సహకారంతోనే మండలంలో పోలింగ్ విజయవంతమయ్యిందన్నారు.

# మహానంది మండలంలో 85.59 శాతం పోలింగ్

**– ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికలు**

**– మొరాయించిన ఈవీఎంలు, ఇబ్బందిపడ్డ ఓటర్లు**

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది మండలంలో సార్వత్రిక ఎన్నికలు 85.59 శాతంగా నమోదయ్యాయి. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికలు మహానంది మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో మూడు చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండలంలో 29,760మంది ఓటర్లు ఉండగా 25,470మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని రిటర్నింగ్ అధికారి తెలిపారు. సాయంత్రం 6గంటల సమయం ముగిసినా అబ్బీపురం, బొల్లవరం, మసీదుపురం, గాజులపల్లి, ఆర్ఎస్ గాజులపల్లిలో ఇంకా 700మంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్యూ లైన్లలో వేచివున్నారని అన్నారు. మండలంలో అత్యధికంగా సీతారామ పురం, నందిపల్లి గ్రామాలలో 92శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినయోగించుకున్నారని అన్నారు. ఈవీఎంలు మొరాయించడ ంతో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అసలే


మహానందిలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరిన ఓటర్లు

ఉక్కపోతగా ఉండడంతో క్యూ లైన్లలో చమటలు కారుతూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరి వేచివుండి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహానంది ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్ తమ సిబ్బందితో, సాయుధ బలగాలతో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. మండల తహశీల్దార్, డిప్యూటి తహశీల్దార్, ఇంచార్జి ఎంపీడీఓలు, ఎన్నికల అధికారులు మండల పర్యవేక్షణ చేస్తూ ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పర్యవేక్షించారు.

# ఆదోనిలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**65.34 శాతం పోలింగ్ నమోదు**

**పోలీసుల గట్టి బందోబస్తు.. ఊపిరి పీల్చుకున్న అధికారులు**

**ఆదోనిటౌన్, మేజర్‌న్యూస్:** ఆదోని అసెంబ్లీ సెగ్మెంట్ లోని 256 పోలింగ్ స్టేషన్లలో సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఆదోని నియోజకవర్గం మొత్తం ఓటర్ల సంఖ్య 2 లక్షల 63 వేల 58 ఓట్లు కాగా, రాత్రి పోలింగ్ ముగిసే సమయానికి 1లక్ష 71వేల874మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అందులో పురుషుల ఓటర్లు 85 వేల 893, మహిళా ఓటర్లు 85 వేల 961మంది, ఇతరులు 20 మందిదాకా ఉన్నారు. ఆదోని నియోజక


ఓటు హక్కును వినియోగించుకున్న పార్థసారథి

వర్గం వ్యాప్తంగా మొదటి మూడు గంటల్లో పోలింగ్ మందకొడిగా సాగింది. ఆ తర్వాత 11గంటల నుంచి ఓటింగ్ వేగం పుంజుకుంది. కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద కొంతమంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొని ఫోటోలు దిగి అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్న స్ఫూర్తిని చాటారు. తొలిసారి ఓటు వేసిన యువతీ యువకులు, మహిళలు, అధికారులు కూడా ఓటు వేసిన ఉత్సాహంలో బయటకొచ్చి సెల్ఫీలు దిగి సామాజిక మాధ్య మాల్లో పోస్టు చేశారు. ఇదిలా ఉండగా.. ఆదోని సబ్ కలెక్టర్, ఎన్నికల అధికారి శివ్ నారాయణ్ శర్మ, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సాయిప్రసాద్ రెడ్డి, ఎన్డీఏ కూటమి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పార్థసారథి, ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే


బారులు తీరిన ఓటర్లు

మీనాక్షినాయుడు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్, ఆదోని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ, టిడిపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి తదితర రాజకీయ ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాత్రి 8 గంటల 30 నిముషాల ఎన్నికలు ముగిసే సమయానికి 65.34 శాతం పోలింగ్ నమోదైనట్లు ఆదోని సబ్ కలెక్టర్, ఎన్నికల అధికారి శివ్ నారాయణ్ శర్మ తెలియజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదోని డీఎస్పీ శివ నారాయణస్వామి ఆధ్వర్యంలో పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. ఆదోని మండలం పర్వతాపురం గ్రామం పోలింగ్ బూత్ లో సాయంత్రం సాంకేతిక సమస్యలు తలెత్తడంతో కొద్దిసేపు పోలింగ్ ఆగిపోయింది. వెంటనే అధికారులు వచ్చి సాంకేతిక సమస్యలను పరిష్కరించడంతో ఓటర్లు ఓటు వేయగలిగారు. ఎట్టకేలకు ఆదోనిలో ప్రశాంతంగా పోలింగ్ ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.


ఓటు వేసిన సాయిప్రసాద్‌రెడ్డి

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు


ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు

**గడివేముల, మేజర్‌న్యూస్ :** గడివేముల అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గడివేముల మండలంలో 42 పోలింగ్ బూత్‌లలో సోమవారం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 34,411 మొత్తం ఓట్లు ఉన్నాయి. స్త్రీలు 17,512, పురుషులు 16ఇ897 , ట్రాన్స్‌జెండర్ 2 ఉన్నారు. మండలంలో ప్రధానంగా వైయస్సార్‌సీపీ, తెలుగుదేశం పార్టీల అభ్యర్థులకు పోటాపోటీగా ఓటర్లు ఓటు వేసినట్లు సమాచారం. అసలు అంచనాలకు అందకుండా ఈ ఎన్నికల్లో ఓటరు తమ తీర్పు ఇవ్వబోతున్నట్లు భారీగా ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని భారీగా హాజరయ్యారు. మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. చెదురు, ముదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికల సాధారణ పరిశీలకుడు ఐఏఎస్ పంకజ్‌కుమార్, లిజనింగ్ ఆఫీసర్ ఆంజనేయులు, విజయ్ కుమార్‌లు మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట భద్రత చర్యలను గడివేముల ఎస్సై బీటి వెంకటసుబ్బయ్య పర్యవేక్షించారు. సోమవారం సాయంత్రం గడివేములలో భారీ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుసినప్పటికి సైతం ఓటర్లు తమ ఓటు హ్కును వినియోగించుకునేందుకు భారీగా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం సమయం ఆరు గంటల వరకు మాత్రమే పోలింగ్ నిర్వహించడానికి వీలున్నందున ఆరు గంటల లోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు అధికారులు స్లిప్పులు ఇచ్చి వారికి తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నారు. భారీ వర్షం కారణంగా విద్యుత్‌కు అంతరాయం ఏర్పడడంతో, రాత్రి సమయం కావడంతో కాస్త ఓటర్లు ఇబ్బందికి గురయ్యారు.

# ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన శ్రీదేవమ్మ


ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తున్న శ్రీదేవమ్మ

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలో సోమవారం జరిగిన శాసనసభ పార్లమెంటు ఎన్నికల ప్రక్రియను వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవమ్మ పరిశీలించారు. మండంలోని బొందిముదుగుల, ముక్కెళ్ళ, మారెళ్ళ, ఎద్దులదొడ్డి, తుగ్గలి, జొన్నగిరి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. అనంతరం సాయంత్రం ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి నాయకుడికి కార్యకర్తకి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుతున్నట్లు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు


ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరిన ఓటర్లు


ఓటు హక్కు వినియోగించుకున్న శ్రీరామ్‌గౌడ్

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలోని సోమవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అన్ని గ్రామాల్లో ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన ఎన్నికల సాయంత్రం 6గంటలకు ముగిశాయి. ముక్కెళ్ళ గ్రామంలో ఎన్నికల సమయం 6గంటలు దాటినప్పటికీ ఓటర్లు క్యూలైన్లు ఉండటంతో వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అధికారులు చేశారు. మండలంలో దాదాపు 75శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండటంతో అటు అధికారులు, ఇటు రాజకీయ పార్టీల నాయకులు ఊపిరిపీల్చుకున్నారు. ఎన్నికల సందర్భంగా పత్తికొండ రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, తుగ్గలి, జొన్నగిరి ఎస్ఐలు మల్లికార్జున, రామాంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికలు

**– 255 పోలింగ్ బూతులలో 75 శాతం నమోదు**


బారులుతీరిన ఓటర్లు

**పత్తికొండటౌన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా నిర్వహించారు. సోమవారం ఉదయం 7గంటలకే ఓటు వేసేందుకు బారులు తీరారు. పత్తికొండ మండలంలో ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఈ శ్యాంబాబు, వెల్దుర్తి మండల పరిధిలోని చెరుకుల పాడు గ్రామంలో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఇండియా కూటమి సీపీఐ అభ్యర్థి రామచంద్రయ్య తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పలు చోట్ల వికలాంగులు, దివ్యాంగులు ఓటు వేయడానికి ఇబ్బందులు పడ్డారు. మండల పరిధిలోని మద్దికెర, తుగ్గలి, వెల్దుర్తి, దేవనబండ, తదితర గ్రామాల్లో ఓటర్లు ప్రశాంతంగా ఓటును వినియోగించుకున్నారు. పలు గ్రామాల్లో రాత్రి వరకు ఓటింగ్ సరళిని నిర్వహించారు. 255 పోలింగ్ బూతులలో 75శాతం పోలింగ్ నమోదైందని అధికారులు తెలిపారు.

సూర్య



# నంద్యాలలో ప్రశాంతంగా పోలింగ్

- అక్కడక్కడ తోపులాట మినహా ప్రశాంతం
- ఓటేయడానికి పోటెత్తిన ఓటర్లు
- భారీగా పెరిగిన పోలింగ్ శాతం
- 5 గంటల వరకు పోలింగ్ శాతం **71.54 శాతం**



వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలలో భాగంగా సోమవారం జరిగిన పోలింగ్ నంద్యాల పట్టణంలో అత్యంత ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఇదే మొదటి సారి అని చెప్పవచ్చు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ సమయం. అయితే కొన్ని ప్రాంతాల్లో ఈవీఎంలు మొరాయించడంతో కొంత ఆలస్యంగా పోలింగ్ నిర్వహించారు. సాయంత్రం 6గంటలకు పోలింగ్ ముగిసినా ఇంకా క్యూ లైన్లు ఉండడంతో పోలింగ్ రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగింది. పట్టణంలోని 286 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల అధికారులు ఎండ తీవ్రతను తట్టుకొనేందుకు షామియానాలు వేశారు. మరికొన్ని ప్రాంతాల్లో వేయకపోవడంతో ఎండలోనే క్యూ లైన్లలో నిలబడి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. వృద్దులు, దివ్యాంగులు సైతం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చుట్టుపక్కల గ్రామాలలో పోలూరు, చింతకుంట్ల, గోస్పాడు, పెద్దకొట్టాలతో పాటు మరికొన్ని గ్రామాల్లో గ్రామీణ ప్రజలు ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు ఓటు వేయడానికి పోటెత్తారు.



ఎండలోనే నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్న ఓటర్లు

అలాగే పట్టణంలో చెదురు ముదురు తోపులాటలు, గొడవలు జరిగినా ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. జిల్లాలో ఆరు అసెంబ్లీ స్థానాలకు 13,89,307మంది ఓటర్లు ఉండగా ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో 2,32,676 మంది, బనగానపల్లె నియోజకవర్గంలో 2,41,179మంది, డోన్‌లో 2,27, 351, నందికొట్కూరులో 2,18,047, నంద్యాల 2,73,938మంది, శ్రీశైలం 1,96,116మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో మొత్తం 1711పోలింగ్ కేంద్రాలు, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రతను అధికారులు ఏర్పాటు చేశారు. నిర్భయంగా, స్వేచ్ఛగా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అలాగే ఉదయం నుంచి మధ్యాహ్నం 11గంటల వరకు వాతావరణం కొంతమేర చల్లగా ఉండడంతో ఓటర్లు కూడా ప్రశాంతంగా ఓటు వేశారు. మధ్యాహ్నం 3గంటల వరకు కొంతమేర ఎండ ఉండడంతో సాయంత్రం 3గంటల తరువాత ఓటు వేయని వారు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకుని ఓటు వేశారు.



ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ శ్రీనివాసులు



మొదటి ఓటును వినియోగించుకున్న వృద్ధుడు

**ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు పోలింగ్ శాతం 5.10శాతం :** ఆళ్ళగడ్డ 4.90శాతం, బనగానపల్లె 5.32శాతం, డోన్ 4.75శాతం, నందికొట్కూరు 4.29శాతం, నంద్యాల 5.22శాతం, శ్రీశైలం 6.21శాతం నమోదైంది.

**ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు పోలింగ్ శాతం 11.22శాతం :** ఆళ్ళగడ్డ 10.68 శాతం, బనగానపల్లె 11.94శాతం, డోన్ 10.44 శాతం, నందికొట్కూరు 10.06శాతం, నంద్యాల 12.42 శాతం, శ్రీశైలం 11.50 శాతంగా నమోదైంది.

**ఉదయం 10గంట ల నుంచి 11గంటల వరకు పోలింగ్ శాతం 23.04శాతం:** ఆళ్ళగడ్డ 23.47 శాతం, బనగానపల్లె 21.79శాతం, డోన్ 23.30శాతం, నందికొట్కూరు 20.36శాతం, నంద్యాల 25.85 శాతం, శ్రీశైలం 22.80శాతంగా నమోదైంది.

**ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు పోలింగ్ శాతం 28.21శాతం:** ఆళ్ళగడ్డ 28.58శాతం, బనగానపల్లె 26.88 శాతం, డోన్ 28.21శాతం, నందికొట్కూరు 28.69శాతం, నంద్యాల 28.66శాతం, శ్రీశైలం 28.22శాతంగా నమోదైంది. 12గంటల నుంచి 1గంట వరకు 44.27శాతంగా నమోదైనట్లు అధికారులు తెలిపారు.



ఎండలోనే నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్న ఓటర్లు

**3గంటల వరకు నమోదైన పోలింగ్ శాతం 59.37శాతం :** ఆళ్ళగడ్డ 65.17 శాతం, బనగానపల్లె 57.54 శాతం, డోన్ 60.98 శాతం, నందికొట్కూరు 56.75శాతం, నంద్యాల 56.62శాతం, శ్రీశైలం 59.15శాతం నమోదైంది.

**5గంటల వరకు నమోదైన పోలింగ్ శాతం 71.54శాతం :** ఆళ్ళగడ్డ 71.13శాతం, బనగానపల్లె 70.83శాతం, డోన్ 78.84శాతం, నందికొట్కూరు 67.4శాతం, నంద్యాల 68.41శాతం, శ్రీశైలం 72.80శాతంగా నమోదైంది.

12గంటల వరకు ఆళ్ళగడ్డ, బనగానపల్లె, డోన్, నందికొట్కూరు, నంద్యాల, శ్రీశైలం నియోజకవర్గాల్లో 3,91,891మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. కొంత మంది ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును మధ్యాహ్నం 1గంట వరకు వినియోగించుకోగా సాయంత్రం 3గంటల నుంచి మరికొంత మంది ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో ఓటేయడానికి పోటెత్తడంతో పోలింగ్ ఆలస్యంగా కొనసాగింది. 5గంటల నుంచి 6గంటల వరకు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు రాత్రి వరకు ఓటేయడానికి ఉండడంతో పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉంది.



షామియానాల కింద బారులు తీరిన ఓటర్లు

## ఓర్వకల్లులో 85.04 శాతం పోలింగ్ నమోదు

**సాయంత్రం గాలివానతో ఓటర్లకు అంతరాయం**

**కొన్ని గ్రామాలలో ఈవీఎంల మొరాయింపుతో ఆలస్యంగా పోలింగ్ ప్రారంభం**

**ఉదయం 6.30 కి పోలింగ్ బూతులకు చేరుకున్న ఓటర్లు**

**ఇరువర్గాల మధ్య స్వల్ప ఘర్షణలతో ముగిసిన పోలింగ్**



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ఓర్వకల్లు మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 85.04శాతం పోలింగ్ నమోదయింది. వేసవి కాలం కావడంతో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఓటర్లు ఉదయం ఆరున్నర గంటలకే పోలింగ్ బూతులకు చేరుకున్నారు. మండలంలో 58 పోలింగ్ బూతులకు కొన్ని బూతులలో కొద్దిగా ఆలస్యంగా ప్రారంభం కాగా ఓటర్లు కొంత అసహనానికి గురయ్యారు.మిగతా బూతులలో ఉదయం ఏడు గంటలకే పోలింగ్ ప్రారంభమైంది. మండల వ్యాప్తంగా 48654 ఓటర్లు ఉండగాపురుషులు 23639 మంది మహిళలు 25001 ట్రాన్స్ జెండర్స్ 18మంది ఉన్నారు. ఏడు గంటలకే ప్రారంభమైన పోలింగ్ ఉదయం 11 గంటలకు 12,883 ఓట్లు పోలై 26.16శాతం నమోదయింది. మధ్యాహ్నం ఒంటిగంటకు 20782 ఓట్లు పోలై 42.75% నమోదయింది. మూడు గంటలకు 28,248 ఓట్లు పోలై 58.11% నమోదయింది. 9:30 వరకు ఓటర్లు 41375, పురుషులు 20333, స్త్రీలు 21034, 8 మంది ట్రాన్స్జెండర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పోలింగ్ 85.04% నమోదయిందని తాసిల్దార్ తెలిపారు.సాయంత్రం గాలివాన కారణంగా మండలంలోని కొన్ని గ్రామాలలో ఓటర్లకు అంతరాయం ఏర్పడిన రాత్రి 9:30 దాకా ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అక్కడక్కడ ఇరువర్గాల మధ్య స్వల్ప ఘర్షణల చోటు చేసుకోవడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి సద్దుమణిగించారు, పోలింగ్ కేంద్రాలలో ఓటు వేయడానికి వచ్చిన వృద్ధులకు వికలాంగులకు పోలీస్ సిబ్బంది సహాయం అందించారు.ఓటర్లకు ఇబ్బంది కలగకుండా కర్నూలు రూరల్ సీఐ కిరణ్ కుమార్ రెడ్డి ఎస్సై రాజారెడ్డి కేంద్ర బలగాలతో జిల్లా పోలీస్ యంత్రాంగంతో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఈవీఎం మిషన్లను అధికారులు పూర్తి భద్రతతో కర్నూలుకు తరలించారు.



## ఆలూరులో పెరిగిన పోలింగ్ శాతం

**నియోజకవర్గంలో 77.71 శాతం**

**అత్యధికం ఆస్పరి మండలం తురువగల్లు లో 93 శాతం పోలింగ్**

**ఆలూరు, మేజర్ న్యూస్ :** ఆలూరు నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల పోలింగ్ లో 77.71 శాతం పోలింగ్ అయినట్లు అధికారులు తెలిపారు.అత్యధికంగా ఆస్పరి మండల తురువగల్లు లో 93 శాతం పోల్ అవ్వగా జిల్లలో గత ఎన్నికల కంటే ప్రజలు ఎక్కువ శాతం తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించి నా ఆలూరు, కారుమంచి, మొలగవల్లి కేంద్రాల్లో టీడీపీ,వైసీపీ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. ఒకరునొకరు తోసుకున్నట్లు తెలిసింది. కప్పట్రాళ్ల లో టీడీపీ నాయకులు పచ్చ చొక్కా ధరించి ఎన్నికల బూత్ లో ప్రవేశించారని ఏజెంట్ గా లేకున్నా చివరి వరకు ఉన్నారని వైసీపీ నాయకులు డిఎస్పీ కి పిర్యాదు చేశారు. మొలగవల్లి లో టీడీపీ,వైసిపి నాయకుల మధ్య వాగ్వాదం జరిగినా పోలీసులు వారిని తరిమికొట్టారు. ఆలూరు నియోజకవర్గంలో 2,58,997 ఓటర్లు ఉండగా అందులో 1,30083 ఓటర్ల పురుషులకు గాను 1,02169 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 1,28,861 మహిళా ఓటర్లకు గాను 99075 మహిళా ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కున్నారని అన్నారు. ట్రాన్స్ జెండర్ లు 53 ఓట్లకు గాను 29 మంది ఓటు వేశారని ఆర్.ఓ రామునాయక్ తెలిపారు. మొత్తం 2,58,997 ఓట్లకు గాను 2,01265 ఓట్లు పొలయ్యాయని 77.71 శాతం నియోజకవర్గంలో పోలయ్యాయని అన్నారు. అభ్యర్థులు ఓటర్ స్లిప్ లు సరిగ్గా అందించకపోయినా ఓటర్ మాత్రం ఎంత కాస్త మొచ్చినా సుదూర ప్రాంతాల నుండి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు.



ఆలూరులో బారులు తీరిన ఓటర్లు



వృద్ధుడ్ని ఓటు వేసేందుకు తీసుకువస్తున్న దృశ్యం

## హొళగుందలో ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికలు



ఓటు హక్కును వినియోగించుకున్న శివప్రకాశ్ కుటుంబ సభ్యులు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలంలో సోమవారం సార్వత్రిక ఎన్నికలు ప్రశాతంగా జరిగాయి. హొళగుందలోని 37వ పోలింగ్ బూత్, పెద్దగోనేహల్, ముద్దటమాగి, హొన్నూర్ క్యాంఫ్ గ్రామాల్లో ఈవిఎంలు మోరాయించాయి. ఓటర్లు ఉదయాన్నే ఓటరు స్లీప్, ఆధార్ కార్డులను తెచ్చికుని పోలింగ్ బూత్ వద్ద గంటల తరబడి భైఠాయించారు. తరవాత పని చేయడంతో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని సుళవాయి, ఇతర గ్రామాల్లో ఇరు పార్టీల నాయకుల మధ్య వివాదాలు చోటు చేసుకున్నాయి. మండలంలోని ఎల్లార్తి గ్రామంలో ఆదివారం రాత్రి వైసీపీ, టీడీపీ నాయకుల మధ్య ఘర్షణ జరిగింది. ఓటర్లకు డబ్బులను పంపిణి చేసే విషయంలో వివాదానికి దిగి దాడి చేసు కున్నారు. సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్ సరళని హొళగుంద బూత్‌లలో అభ్యర్థి విరుపాక్షి సందర్శించి తెలుసు కున్నారు. ఆయన మాట్లాడుతూ ఈ రోజు ఉదయాన్నే చినుకులు పడ్డాయని చల్లగా గాలి వీసిందని ఆది వైసీపీ ప్యాన్ గాలి అన్నారు. ఎన్నికల్లో తప్పక గెలుస్తాం అధికారం వైసీపీదేనన్నారు. ఆదోని మార్కెట్ యార్డు ప్రముఖ పారిశ్రామిక వేత్త టీడీపీ సీనియర్ నాయకుడు ఎన్‌సి శివప్రకాశ్ కుటుంబ సభ్యులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును విని యోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ పెద్దయ్య నాయుడు మండలంలోని పోలింగ్ బూత్ వారిగా సిబ్బందితో పర్యవేక్షించారు.



ఈవిఎం మొరాయించడంతో 37వ బూత్ వద్ద భైఠాయించిన ఓటర్లు

ఓటు హక్కును వినియోగించుకున్న

# ఎమ్మెల్యే అభ్యర్థులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** శ్రీశైలం నియోజకవర్గం సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం పోలింగ్ 7గంటలకు ప్రారంభం కాగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి సొంత గ్రామం వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి ఆత్మకూరులోని వ్యవసాయ మార్కెట్ యార్డు 52వ బూతులో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు.



ఓటు హక్కును వినియోగించుకున్న శిల్పా చక్రపాణి రెడ్డి



ఓటు హక్కును వినియోగించుకున్న బుడ్డా రాజశేఖర్ రెడ్డి

## చెన్నంపల్లిలో ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే బిజ్జం

**అవుకు, మేజర్‌న్యూస్ :** అవుకు మండలంలోని తన స్వగ్రామమైన చెన్నంపల్లెలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థసారధి రెడ్డి తన కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ఎంతో పవిత్రమైనదని రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన హక్కు అని దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



ఓటు హక్కు వినియోగించుకుంటున్న బిజ్జం పార్థసారధి రెడ్డి

## అవుకులో ప్రశాంతంగా పోలింగ్

**అవుకు, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అవుకు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రశాంతంగా పోలింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం కొద్దిసేపు సంఘపట్నం, రామవరం పోలింగ్ స్టేషన్‌లలో ఈవిఎంలు మొరాయించడంతో కొంత ఆలస్యం జరిగినప్పటికీ ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ప్రజలు ఉదయం నుంచే బారులు తీరి ఓటు వేయడానికై ఎంతో ఆసక్తిని కనపరిచారు. మండలంలో 72శాతం ఓటింగ్ నమోదైనట్లుగా ఎంపీడీవో ఎ. మల్లారెడ్డి తెలిపారు. అదే విధంగా పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 108మంది పోలింగ్ సిబ్బందిని మండలం అంతటా మోహరింపజేసినట్లు ఎస్.ఐ కిరణ్ తెలిపారు. వీరిలో ఒక డి.ఎస్.పి ఇద్దరు సి.ఐలు, ముగ్గురు ఎస్.ఐలు, 7మంది ఏ.ఎస్.ఐలు మిగిలిన వారంతా హోంగార్డులు, కర్నాటక పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ప్రశాంతంగా పోలింగ్

**ఓటు హక్కు వినియోగించుకున్న 10లక్షలకు పైగా ఓటర్లు**

**నంద్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు**

**నంద్యాల, మేజర్‌న్యూస్‌బ్యూరో :** జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా చివరి దశకు చేరుకుందని జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆయన చాంబర్లో మీడియా వాయిస్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందన్నారు. చిన్నచిన్న సంఘటనలు మినహా పోలింగ్ ప్రక్రియంతా ప్రశాంతంగా, సజావుగా సాగిందన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఉదయం నుంచే ఓటర్లు బార్లు తీరి తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపారన్నారు.. రాత్రి 9 గంటల సమయానికి జిల్లాలో 77% శాతానికి పైగా పోలింగ్ నమోదయిందని... ఇంకా నియోజకవర్గాల్లో ఐదారు పోలింగ్ కేంద్రాలలో ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరి ఉన్నారన్నారు. సాయంత్రం 6 గంటలకు సమయంలో క్యూలైన్లో నిలిచి ఉన్న ఓటర్లందరికి స్లిప్పులు పంపిణీ చేసి ఓటింగ్ కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకున్నా మన్నారు. ఓటింగ్ ప్రక్రియ ముగిసిన పిదప నియోజకవర్గాల వారిగా ఓటర్ల నమోదైన వివరాలు వెల్లడిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 13,89,396 ఓటర్లకు గాను రాత్రి 9 గంటల సమయానికి 10,80,277 మంది ఓట్లు పోలయయ్యానారు. ఇందులో పురుష ఓటర్లు 5,26,396, మహిళా ఓటర్లు 5,53,746, ఇతరులు 135 ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇంకను క్యూలైన్లలో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు బార్లు తీరి ఉన్న నేపథ్యంలో పూర్తి వివరాలు పోలింగ్ ప్రక్రియ ముగిసిన పిదప వెల్లడిస్తామని కలెక్టర్ తెలిపారు.



# నందికొట్కూరులో ప్రశాంతంగా పోలింగ్

– ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

– 80 శాతం పైగా పోలింగ్

**నందికొట్కూరు, మేజర్‌న్యూస్ :** నందికొట్కూరు నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఉదయం 7 గంటల నుంచి ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ బూత్‌ల వద్ద వేచి ఉన్నారు. అక్కడ అక్కడ మొరాయించిన ఈవిఎంలు. దీంతో ఆ ప్రాంతాలలో ఆలస్యంగా ప్రారంభమైన పోలింగ్. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. నందికొట్కూరు నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,18,047 ఉండగా, దాదాపుగా 80 శాతం పైనే పోలైనట్లు అధికారులు వెల్లడించారు. ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు మాండ్ర శివానందరెడ్డి, బైరెడ్డి రాజశేఖరరెడ్డి, బైరెడ్డి సిద్దార్థరెడ్డిలు ఉన్నారు. పగిడ్యాల మండలంలో ముచ్చుమర్రి గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్న నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బైరెడ్డి శబరి. నందికొట్కూరు పట్టణం హాజీ నగర్ ఉర్దూ స్కూల్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్, నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్న నందికొట్కూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య. అలాగే పాములపాడు మండలం మద్దూరు గ్రామంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్. అందరి సహకారంతో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.



ఓటు హక్కును వినియోగించుకున్న బైరెడ్డి శబరి



కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న తోగూర్ ఆర్థర్



ఓటు హక్కును వినియోగించుకున్న దారా సుధీర్



ఓటు హక్కును వినియోగించుకున్న జయసూర్య



ఓటు వేసేందుకు బారులు తీరిన ప్రజలు

# ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్

- **బారులు తీరిన ఓటర్లు.. మహిళా ఓటర్లు అధికం**
- **ఓటు హక్కును వినియోగించుకున్న వైసీపీ, టిడిపి నాయకులు**

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.ఎన్నికల్లో తమ ఓటు హక్కును ఆయా పార్టీల నాయకులు వినియోగించుకున్నారు. ఆలూరు నియోజకవర్గములో దేవనకొండ, ఆస్పరి మండలాలలో ఓటింగ్ కొంచెం నెమ్మదించినా అనుకున్న టార్గెట్ ను మాత్రం పూర్తి చేశారు.ఉదయం 7గంటల నుండి ఓటర్లు పోలింగ్ బూత్ ల నందు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.చిప్పగిరి లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి కుమారుడు, సోదరులతో కలిసి ఓటు వేయగా వైకుంఠం మల్లికార్జున కూడా చిప్పగిరిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. హొలగుంద మండలం పెద్దహ్యేట లో వీరభద్రగౌడ్ కుమారుడు గిరిమల్లేష్ గౌడ్ తో కలిసి ఓటు వేయగా టిడిపి మహిళా నాయకురాలు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం జ్యోతి, ప్రసాద్ దంపతులు ఆలూరు లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే చిప్పగిరి మండలం బెల్డోణ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి అరకట్ల నవీన్ కిషోర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అయితే ఆలూరు పట్టణంలో వైసీపీ, టీడీపీ నాయకులు వాగ్వాదం చేసుకున్నారు. అలాగే చింతకుంటలో ఈవిఎం మొరాయించడంతో 10.30 గంటలకు మొదలు పెట్టారు. కారుమంచిలో అధికారి సైకిల్ వేయమని చెప్పారని వైసిపి నాయకులు ధర్నా చేయగా తహశీల్దార్ నాయకుల పిర్యాదు మేరకు జిల్లా అధికారులకు పంపారు. అలాగే కైరుప్పలలో ఈవిఎం మొరాయించగా వేరే ఈవిఎం ను ఉపయోగించారు. నియోజకవర్గంలో చెదురు, ముదురు సంఘటనల తప్ప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.



మొలగవల్లిలో క్యూలో నిలబడిన ఓటర్లు



ఓటు వేసిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కిషోర్



ఓటు వేసి సిరా గుర్తును చూపుతున్న విరుపాక్షి, కుటుంబసభ్యులు



ఓటు వేసిన వైకుంఠం మల్లికార్జున



ఓటు వేసి సిరా గుర్తును చూపుతున్న టీడీపీ అభ్యర్థి వీరభద్ర గౌడ్,గిరి మల్లేష్ గౌడ్



ఓటు వేసి వస్తున్న వైకుంఠం జ్యోతి,ప్రసాద్ దంపతులు

సూర్య మంగళవారం | 14 మే 2024

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు


ఓటు వేయడానికి బారులు తీరన ఓటర్లు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె నియోజకవర్గంలో సోమవారంనాడు జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిలిచాయి. సోమవారంనాడు ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి సుదూర ప్రాంతాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి ఓటర్లు తమ సొంత గ్రామాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం బనగానపల్లె నియోజకవర్గంలో 2,41,179 మంది ఓటర్లు ఉండగా వారిలో 76.32 శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం 6గంటల వరకు నమోదైన పోలింగ్ శాతమే అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటరు ఈవిఎంలలో నిక్షిప్తం చేశారు. కొన్నిచోట్ల ఈవిఎంలు మొరాయించడంతో కాస్త ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. ఓటరు ఓటు వేయడానికి ఓటరు గుర్తింపు కార్డుతోపాటు మరో 13రకాల గుర్తింపు కార్డులను అనుమతించారు. సమస్యాత్మక గ్రామాల్లో సిఆర్‌పిఎఫ్ బలగాలతోపాటు సీసీ కెమెరాలను వీడియోగ్రాఫర్లను అందుబాటులో ఉంచారు. పోటీ చేసిన అభ్యర్థులు నియోజకవర్గంలోని 5మండలాలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఓటింగ్‌పూర్తి అయిన తరువాత ఈవిఎంలను సీజ్ చేసి నంద్యాలలోని శాంతిరామ్ ఇంజనీరింగ్‌కళాశాలకు తరలించారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

(మొదటిపేజి తరువాయి..)

సాయంత్రం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగిందన్నారు..ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బార్లు తీరి ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. విజయవంతంగా పోలింగ్ నిర్వహణకు సహకరించిన అబ్జర్వర్లకు, జిల్లా రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు, సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, జిల్లా అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఏఆర్‌ఓలు , ప్రిసైడింగ్ అధికారులు, ఏపీవోలు, ఓపివోలు, పోలీస్ అధికారులు, సిబ్బంది, కేంద్ర బలగాలు, అన్ని రకాల నిఘా స్క్వాడ్లు, సెక్టోరల్, రూట్ అధికారులు, ఎన్‌ఎస్‌ఎస్, మాజీ సైనికులు, ఎన్సిసి మరియు జిల్లా స్థాయి నుంచి గ్రామ వరకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ఇతర ఎన్నికల అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపీడిఓలు, సిబ్బందికి కలెక్టర్ ధన్యవాదాలు తెలియచేశారు.అదే విధంగా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు సహకరించిన అన్ని వర్గాల జిల్లా ప్రజలు, ఓటర్లు, అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు, రాజకీయ పార్టీలు, సంస్థలు, మీడియాకు కూడా కలెక్టర్ ధన్యవాదాలు తెలియచేశారు.ఈసిఐ నిబంధనల మేరకు ఈవీఎంలను రాయలసీమ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థి పై దాడి

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** స్వతంత్ర అభ్యర్థి అయిన రిటైర్డ్ ఏఎస్పీపి.ఎన్ .బాబు స్థానిక పోలీస్ స్టేషన్ ముందు విలేకరులతో మాట్లాడుతూ ఆర్థికమంత్రి బుగ్గన సమక్షంలో ఆయన అనుచరులు నాపై దాడి చేసి కులంపేరుతోదూషించారని వాపోయారు. ఆర్థికమంత్రి బుగ్గన అధికారంతో అనుచరులతో ఓటర్లను మభ్య పెడతారన్న ఉద్దేశంతో ఆయన కాన్వాయ్ వెంట వెళుతుండడంతో ఓర్వలేక నాపై దాడి చేశారని తెలిపారు. పట్టణంలోని స్థానిక పోలీస్ క్వార్టర్స్ స్థలం రహదారిలో ఆయన కాన్వాయ్ వెంటనా వెహికల్‌లో నేను వెళ్తుంటే నా వెంట ఎం దుకు వస్తున్నావు అంటూ అడుగగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేశాననిగతంలో డోన్ డిఎస్పీగా పనిచేశాని తెలుపగ నన్ను వ్యంగ్యాంగా మాట్లాడుతూ కులం పేరుతో దూషించారని తెలిపారు. ఇరువురం వాదోపవాదాలు చేసుకుంటుడగా ఆయన అనుచరులు నా వెహికిల్ అద్దాలు ధ్వంసం చేసి నాపై దాడికి పాల్పడ్డారని పోలీసులు వచ్చి నన్ను కాపాడారని తెలిపారు. నాపై దాడి ఘటనకు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆర్థికమంత్రి బుగ్గన,చైర్మన్ సి. హెచ్ చలం రెడ్డి, వారి అనుచరుల పై ఫిర్యాదు చేశానని తెలిపారు.


మాట్లాడుతున్న స్వతంత్ర అభ్యర్థి పిఎన్ .బాబు

## చెదురుమొదురు ఘటనల మధ్య ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

### మల్లెపల్లి గ్రామంలో టిడిపి, వైసిపి వర్గీయుల మధ్య ఘర్షణ

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** వెల్దుర్తి మండలం మొత్తం మీద అక్కడక్కడ టిడిపి, వైసిపి వర్గీయుల మధ్య జరిగిన ఘర్షణల నడుమ ప్రజలు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం ఉదయం 7ః00 గంటల నుండి ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకోవడానికి బారులు తీరారు. అలాగే ముందు రోజు వర్షం పడటంతో ఒకింత వాతావరణం చల్లబడటంతో ఓటర్లు పోలింగ్ బూత్‌లకు తరలివచ్చారు. పత్తికొండ నియోజకవర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవమ్మ తన కుటుంబ సభ్యులతో కలిసి మండల పరిధిలోని స్వగ్రామమైన చెరుకులపాడు గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే మండల పరిధిలోని మల్లెపల్లె గ్రామంలో టిడిపి, వైకాపా వర్గీయుల మధ్య చిన్నపాటి ఘర్షణ చోటు చేసుకుంది. అదేవిధంగా బొమ్మిరెడ్డిపల్లె, కలుగొట్ల గ్రామాలలో టిడిపి, వైసిపి కార్యకర్తల మధ్య వాదోపవాదాలు చోటుచేసుకోగా, రామళ్ళకోట గ్రామంలో ఇద్దరు టిడిపి కార్య కర్తలు చెప్పులతో దాడులు చేసుకున్నట్లు సమాచారం. మొత్తానికి అడపాదడపా చిన్నపాటి ఘర్షణలు, గొడవల మధ్య ప్రజలు వారి ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవడంతోఎన్నికలఅధికారులు, ప్రజలు,పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు.


ఓటు హక్కును వినియోగించుకున్న కంగాటి శ్రీదేవమ్మ కుటుంబ సభ్యులు

# చెదురు మొదురు ఘటనలు మినహా.. ఎన్నికలు ప్రశాంతం


ఉమర్ అరబిక్ పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత వాతావరణం

**కర్నూలు క్రైమ్/స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు చెదురు మొదురు సంఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నగరంలోని పలు కేంద్రాల వద్ద టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య పరస్పర దాడులు జరిగాయి. ఘర్షణలు జరుగుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు. పాత బస్తీలోని పలు కేంద్రాల వల్ల ఉదయం నుంచే గొడవలు జరిగాయి.

**ఎన్నికలు ప్రశాంతం :** నగరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. నగరంలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు వేసేందుకు ప్రజలు ఉదయం నుంచే బారులు తీరారు. ఉదయం 5.30గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించిన పోలింగ్ సిబ్బంది సరిగ్గా 7.00గంటలకు పోలింగ్‌ను ప్రారంభించారు. పలు కేంద్రాల్లో నిర్వహించిన మాక్ పోలింగ్‌ను జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ జి.సృజన పరిశీలించారు. ఉదయం 7గంటల నుంచి 9.00 గంటలకు పోలింగ్ మందకొడిగా సాగింది. ఉదయం వర్షం కురవడంతో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆసక్తి చూపలేదు. ఆ తర్వాత పోలింగ్ చురుకుగా సాగింది. మధ్యాహ్నం 2.00గంటల వరకు పోలింగ్ సాఫీగా సాగింది. ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజలు ఆసక్తి చూపారు. అనంతరం 4గంటల వరకు మందకొడిగా సాగిన పోలింగ్ 4.30గంటలు దాటిన పోలింగ్ శాతం కాస్త పెరిగింది. పలు కేంద్రాల్లో సాయంత్రం 6.00గంటల తర్వాత క్యూలైన్‌లో ఉన్న వారికి టోకెన్లు ఇచ్చి ఓటింగ్‌కు అనుమతి ఇచ్చారు.

**పోలింగ్ కేంద్రాల వద్ద టీడీపీ, వైకాపా నాయకుల పరస్పర దాడులు :** నగరంలోని పోలింగ్ కేంద్రాల వద్ద టీడీపీ, వైకాపా నాయకుల మధ్య పరస్పర దాడులు జరిగాయి.

– వన్‌టౌన్ పోలీసుస్టేషన్ సమీపంలోని పలు కేంద్రాల వద్ద వైసీపీ నాయకులు ఫ్యాన్ గుర్తుకు వేయాలని ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తుండగా వాటిని టీడీపీ నాయకులు అడ్డుకున్నారు. దీంతో వైసీపీ నాయకులు టీడీపీ నాయకులపై దాడికి పాల్పడ్డారు.

– సిల్వర్ జూబ్లీ కళాశాల ఆవరణలో పోలింగ్ కేంద్రాల వద్ద నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ నాయకులను ఎందుకు లోపలికి అనుమతి ఇస్తున్నారని ప్రశ్నించిన టీడీపీ నాయకుడు అర్జున్‌పై వైకాపా నాయకులు దాడి చేశారని టీడీపీ నేత రాజుయాదవ్ మీడియాకు వెల్లడించారు.

– ఉస్మానియా కళాశాల సమీపంలోని ఉమర్ అరబిక్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ముగిసే సమయంలో వైకాపా నాయకులు అధిక సంఖ్యలో టీడీపీ ఏజెంట్లను బెదిరించినట్లు ఏజెంట్లు వాపోయారు. అదే ఆవరణలో టీడీపీ నాయకులను కొంతమంది వైకాపా నాయకులు దాడి చేసే ప్రయత్నం చేశారు. దీనిని చిత్రీకరిస్తున్న పాత్రికేయులను బెదిరించి ఫోన్లను లాక్కొని ఫోన్లను పగులగొట్టారు.

– శ్రీరామనగర్‌లోని పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ తరపున దొంగ ఓట్లు వేసేందుకు వచ్చారని టీడీపీ నాయకులు వైకాపా నాయకుల మధ్య కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి అక్కడకు చేరుకొని సమస్యను రాజీపరిచారు. వెంటనే పోలీసులు అక్కడకు వచ్చి పలువురిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

– బండిమెట్ట ప్రాంతంలో వైసీపీ, టీడీపీ నాయకుల తమకు ఓటు వేయాలని ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తూ వారి మధ్య గొడవ జరిగింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను చెదరగొట్టారు.


శ్రీరామనగర్ పోలింగ్ కేంద్రం గొడవను అదుపు చేస్తున్న పోలీసులు

– సిల్వర్ జూబ్లీ కళాశాలలోని 169 పోలింగ్ కేంద్రంలో కురువ అనూష ఓటు వేసేందుకు వచ్చింది. అయితే తనకు ఈవీఎంపై అవగాహన లేదని అక్కడున్న సిబ్బందికి తీసుకెళ్లగా ఆ సిబ్బంది తనకు ఇష్టం లేని అభ్యర్థి ఓటు వేయించారని అనూష పై అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ సంబంధితాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

– కల్లూరు మండలంలోని పందిపాడు గ్రామంలోని పోలింగ్ కేంద్రం వద్ద ఓ పార్టీ నాయకులు దొంగ ఓట్లు వేస్తున్నారన్న సమాచారంతో ఇతర పార్టీకి చెందిన నాయకులు అక్కడకు రావడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు అక్కడకు చేరుకొని సంఘటనను చక్కదిద్దారు.

– వీకర్ సెక్షన్ కాలనీలో వైసీపీ అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి పోలింగ్ జరుగుతున్న విధానాన్ని పరిశీలిస్తుండగా అక్కడున్న స్థానిక నాయకుడు గొడవకు దిగినట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న బైరెడ్డి శబరి కూడా అక్కడకు రావడంతో పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది. 4వ పట్టణ సీఐ తన సిబ్బందితో అక్కడున్న వారికి సర్దిచెప్పి వెనక్కు పంపించారు.

# నంద్యాల జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్


ఓటు హక్కు వినియోగించుకున్న బైరెడ్డి శబరి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఒకటి, రెండు నియోజకవర్గాల్లో స్వల్ప ఘటనలు మినహా పోలింగ్ సజావుగా సాగింది. గతంలో ఎన్నడు లేని విధంగా నంద్యాల జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదైంది. అధికార ప్రతిపక్షాలకు సార్వత్రిక ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారడంతో పోలింగ్‌లో వ్యూహాత్మకంగా వ్యవహరించాయి. పోలింగ్‌కు అధికార యంత్రాంగం విస్తృతమైన ఏర్పాట్లను చేసింది. వేసవి కాలం కావడంతో చాలా పోలింగ్ కేంద్రాల వద్ద షామియానాలు అవసరం మేరకు ఏర్పాటు చేయకపోవడంతో ఓటరు మండుటెండలో నిలబడాల్సి వచ్చింది. జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు జిల్లాలో పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి పరిశీలకుడుగా వచ్చిన ఎన్నికల అధికారులు జిల్లా వ్యాప్తంగా పర్యటించారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపించారు. జిల్లా వ్యాప్తంగా చాలా పోలింగ్ బూత్‌ల్లో ఈవీఎంలు మొరాయించాయి. నంద్యాల జిల్లా కేంద్రంలో ఫరూక్‌నగర్ పోలింగ్ బూత్ 71లో రెండు సార్లు ఈవీఎం పని చేయకోవడంతో రెండు సార్లు ఈవీఎంలను మార్చాల్సి వచ్చింది. రాత్రి 10 గంటల వరకు పోలింగ్ జరిగింది. రాత్రి 9 గంటల సమయానికి జిల్లాలో 77 శాతం పోలింగ్ నమోదైంది. పలు నియోజకవర్గాల్లో ఐదారు పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరి ఉన్నారు. సాయంత్రం 6 గంటల వరకు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చిన వారికి స్లిప్‌లను అందజేశారు. జిల్లాలో మొత్తం 13,89,396 ఓటర్లు ఉండగా రాత్రి 9 గంటల సమయానికి 10,80,277 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 5,26,396, మహిళలు 5,53,746 మంది, ఇతరులు 135 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో 1711 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నంద్యాల పార్లమెంట్‌లో 31 మంది, ఆళ్ళగడ్డలో 18, బనగానపల్లెలో 28, డోన్‌లో 16, నందికొట్కూరు, శ్రీశైలంలో 18, నంద్యాలలో 28 మంది మొత్తం 157 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఆళ్ళగడ్డలో 295, శ్రీశైలంలో 251, పాణ్యం(పార్ట్) 85, నంద్యాలలో 286, బనగానపల్లెలో 277, డోన్‌లో 291 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.


ఓటు హక్కు వినియోగించుకున్న అభిరుచి మధు

పోలింగ్ అనంతరం శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాల ఈవీఎంలను ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాల, ఆళ్ళగడ్డ, బనగానపల్లె నియోజకవర్గాల ఈవీఎంలను శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల, డోన్ ఈవీఎంలను శాంతిరామ్ ఫార్మసీ కళాశాల స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. బేతంచెర్లలో స్వతంత్ర అభ్యర్థి పిఎం బాబు వాహనంపై వైకాపా శ్రేణులు దాడి చేసి వాహనాల అద్దాలను ధ్వంసం చేశారు. ఆళ్ళగడ్డ మండలంలోని బాచాపురంలో ఇరువర్గాలు మధ్య స్వల్ప ఘర్షణ తలెత్తింది. నంద్యాల జిల్లా కేంద్రంలో పోలింగ్ సమయంలో పలు చోట్ల ఉద్రిక్తత వాతావరణం తలెత్తింది. వైకాపా, టీడీపీ శ్రేణులు ఎదురుపడిన సమయంలో కార్యకర్తలు కవ్వింపులకు దిగారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో ఫరూక్‌నగర్ 71వ బూత్‌లో రాత్రి 10 గంటల వరకు పోలింగ్ జరిగింది. పెద్ద సంఖ్యలో ఓటర్లు ప్రొద్దు పోయే వరకు ఉన్నారు. మూడు సార్లు విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో ఓటర్లు విద్యుత్ శాఖ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో ఉదయం 9 గంటలకు 5.10, 10 గంటలకు 11.22, 11 గంటలకు 23.04, 12 గంటలకు 28.21 , ఒంటి గంటకు 44.24, మధ్యాహ్నం 3 గంటలకు 59.37, సాయంత్రం 5 గంటలకు 71.54, రాత్రి 9 గంటలకు 77 శాతం పోలింగ్ నమోదైంది. జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి 71వ పోలింగ్ బూత్ వద్దకు వచ్చి ఎన్నికల అధికారులకు సూచనలు, సలహాలను అందించారు. జిల్లాలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపించారు.

# ఆళ్లగడ్డలో ఉద్రిక్తత వాదోపవాదాలు, ఆరోపణల మధ్య సాగిన పోలింగ్

ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు







**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజక వర్గంలో సోమవారం ఇరు పార్టీల ఆరోపణలు, వాదోపవాదాల మధ్య పోలింగ్ కొనసాగింది. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి కనిపించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం 1 గంటకు 44.64 శాతము పోలింగ్ జరగగా మూడు గంటలకు 65.17 శాతానికి చేరుకోవడం విశేషం. కాగా 5 గంటలకు 71.13 శాతం నమోదయింది.ఆళ్లగడ్డ పట్టణంలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలోని 163 పోలింగ్ కేంద్రంలో అరగంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. ఆళ్లగడ్డ మండలంలోని జి. జంబులదిన్నె, ఓబులంపల్లి గ్రామాల్లో పోలింగ్ సందర్భంగా స్వల్ప ఘటనలు చోటు చేసుకున్నాయి. ఆళ్లగడ్డ పట్టణంలో ఇరు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. ఆళ్లగడ్డ పట్టణం టి.బి రోడ్ లోని మాజీ మంత్రి, ఆళ్లగడ్డ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ ఇంటి వద్ద వారి వాహనాలను పోలింగ్ సరళి పరిశీలించేందుకు పోలీసులు అనుమతించకపోవడంతో అఖిలప్రియ, భార్గవ్ రామ్ ,భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డిలు డీఎస్పీ షర్ఫుద్దీన్, సీఐ రమేష్ బాబు, పట్టణఎస్సైలు షేక్ నగీన,వెంకటరెడ్డిలతోమాకుఒక న్యాయం.. అధికార పార్టీకి ఒక న్యాయమా అని ప్రశ్నించారు. అనుమతి విషయంలో అందరికీ ఒకే న్యాయం ఉండాలని వారు పోలీసులను కోరారు. అలాగే ఆళ్లగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రం ఎదురుగా టిబి రోడ్డుపై వైకాపా నాయకులు గంగుల సుదర్శన్ రెడ్డి డి.ఎస్.పి, పోలీసు అధికారులతో వాహనాల అనుమతి విషయంలో మాట మాట పెరుగగా సహకరించాలని కోరగా సుదర్శన్ రెడ్డి వెను తిరిగి వెళ్లిపోయారు. ఆళ్లగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని ఏపీ జలవనరుల శాఖ గౌరవ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే, ఆళ్లగడ్డ వైకాపా అభ్యర్థి గంగుల బ్రిజేంద్రరెడ్డిలు పరిశీలించారు. ఆళ్లగడ్డ సెయింట్ జోసఫ్ స్కూలు పోలింగ్ కేంద్రంను కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్, టిడిపి నాయకులు సిపి శ్రీనివాస్ రెడ్డి (వాసు) పరిశీలించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సోమవారం జరిగిన పోలింగ్లో యువత సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ఓటు వినియోగించుకోవడం గమనార్హం.నియోజకవర్గంలో సోమవారం నాటి పోలింగ్లో స్వల్ప సంఘటన మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్









**పోలింగ్ సరళిని పరిశీలించిన అభ్యర్థులు**

**ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు**

**పోలీసుల భారీ బందోబస్తు**

**ఎమ్మిగనూరులో 81.71శాతం ఓటింగ్ నమోదు**

**ఎమ్మిగనూరుటౌన్,మేజర్‌న్యూస్ :**ఎమ్మిగనూరు నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద పోలీస్ సిబ్బంది దగ్గరుండి ఓటర్లను క్యూలో ఉండేలా చూశారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో రాత్రి 10 గంటల వరకు 81.71 శాతం ఓట్లు నమోదు అయ్యాయనిఎన్నికల అధికారులు తెలిపారు.నియోజకవర్గ పరిధిలో అక్కడక్కడ ఈవీఎం మిషన్‌లుమొరాయించాయి అక్కడున్న సిబ్బంది వెంటనే స్పందించి సమస్యకు పరిష్కారం చూపారు. దీంతో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు మహిళలు, పురుషులు క్యూలైన్లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనారోగ్య సమస్యతో బాధపడుతున్న వారిని వీల్‌చైర్ సహాయంతో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకు న్నారు. ఎమ్మిగనూరు టీడీపీ అభ్యర్థి బీవీ. జయ నాగేశ్వరరెడ్డి దంపతులు వీవర్స్ కాలనీ పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుక దంపతులు వివర్స్ కాలనీ పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తన సొంత గ్రామమైన కడిమెట్ల గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థి ఖాసీం వలి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అడిషనల్ ఏఎస్పీ నాగబాబు పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తును పర్యవేక్షించారు. ఎమ్మిగనూరు డిఎస్పి సీతారామయ్య, పట్టణ సీఐ మధుసూదన్ రావులు సిబ్బందితో కలిసి ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాల వద్ద పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

# దాడులతో ఓటమిని అంగీకరిస్తున్న బుగ్గన

(మొదటిపేజి తరువాయి..)



ఓట్ల ప్రక్రియను స్థానిక నాయకులను అడిగి తెలుసుకుంటున్న కూటమి అభ్యర్థి కోట్ల

ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్యాపిలిలో మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి పై పోలీసుల సహాయంతో దాడి చేయించడం, అలాగే బేతంచెర్లలో స్వతంత్ర్య అభ్యర్థి ఆయన అనుచరులు దాడికి దిగడం హేయమైన చర్య అన్నారు. గతంలో కూడా ఆయన వ్యవహార శైలిపై ఎదురు మాట్లాడిన వారిని పోలీసు కేసులు, అనుచరులతో దాడులు చేయించడం వంటి దిగజారుడు చర్యలతో ప్రజల మనస్సులో స్థానం కోల్పోయారన్నారు. అయితే ఆయన దాడులు చేసినా, భయభ్రాంతులకు గురిచేసినా ఎవ్వరు ఆందోళన చెందవద్దని, తాము అండగా ఉంటామని భరోసానిచ్చారు.

**ఓట్ల సరళిని పరిశీలించిన కూటమి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి :** సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా డోన్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ సరళిని కూటమి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి ధర్మారం మన్నె సుబ్బారెడ్డితో కలిసి పరిశీలించారు.

**ఓటు హక్కు వినియోగించుకున్న ధర్మారం మన్నె సుబ్బారెడ్డి :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి డోన్ పట్టణంలోని పోలింగ్ కేంద్రంలో సోమవారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఓటు హక్కును వినియోగించుకున్న ధర్మారం మన్నె సుబ్బారెడ్డి



ఓటు కోసం బారులు తీరిన ప్రజలు

## ఓటు హక్కు వినియోగించుకున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, కుటుంబ సభ్యులు



ఓటు హక్కును వినియోగించుకున్న బీసీ కుటుంబ సభ్యులు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** సోమవారం నాడు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బనగానపల్లె టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి బీసీ ఇందిరమ్మ కుమారుడు మనోహర్ రెడ్డి గారి కుటుంబ సభ్యులు బనగానపల్లె పట్టణంలోని కస్బా పాఠశాల నందు వారి ఓటు హక్కును వినియోగించు కోవడం జరి గింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణం లో ఓటర్లు నిర్భయంగా ఓటు వేశారని ప్రశాంత ఓటింగ్ సరళి టీడీపీకి అనుకూలిస్తుందని ఉదయం నుంచే టీడీపీకి ఓటు వేయడానికి ఓటర్లు బారులు తీరారని ఈ ఎన్నికల్లో తప్పకుండా తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

# మద్దూరులో ఓటు వేసిన ఎమ్మెల్యే కుటుంబం

పాములపాడు మండలంలో 78 శాతం పోలింగ్



**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండలంలో మొత్తం 40 పోలింగ్ కేంద్రాలలో సోమవారం ఉదయం ఏడు నుంచి సాయంత్రం 6వరకు ప్రజలు ఉత్సాహంగా తమ ఓట్లు వినియోగించుకున్నారు ఉదయం రెండు పాములపాడు లో 207 పోలింగ్ కేంద్రంలో ఈవిఎం మురాయించి ఒక గంట ఆలస్యంగా ప్రారంభం అయినప్పటికిని ఎక్కడ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు తమ ఓటు హక్కును ఉత్సాహంగా వినియోగిం చుకున్నారు సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసినప్పటికీ ఇస్కాల గ్రామంలో ఇంకా ఓటింగ్‌లో పాల్గొంటున్నారు ఆరు గంటల లోపల పోలింగ్ కేంద్రం ఆవరణలోకి వచ్చిన వారికి ఓటింగ్ కొనసాగిస్తున్నారు. ఈ గ్రామంలో రాత్రి 9 వరకు కొనసాగే అవకాశం ఉంది.ఎమ్మెల్యే అభ్యర్థి,మాజీ ఎమ్మెల్యే తమ ఓటును వినియోగించుకున్నారు: మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి వేంపేట గ్రామంలో తమ ఓటు వేశారు నందికొట్కూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్థర్ కుటుంబ సభ్యులతో కలిసి మద్దూరు గ్రామంలో ఓటు వేశారు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధార సుధీర్, టిడిపి అభ్యర్థి గిత్త జయసూర్య, మండలంలోని ఇస్కాల, ఎర్ర గూడూరు, పాములపాడు,పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఇస్కాలలో 99శాతం పోలింగ్ జరిగిందని,2100 ఓట్లకు గాను 2080 ఓట్లు పోలైనట్లు సమాచారం.

# పోలింగ్ ప్రశాంతం.79.9 పోలింగ్

- ఈవీఎంలు మొరారించడంతో రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైన పోలింగ్
- ఈవీయంలు పనిచేయక పోవడంతో వెనుదిరిగి వెళ్లిన మహిళలు
- ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్న యువ ఓటర్లు
- సమయం ముగిసిన పోలింగ్ కేంద్రం వద్ద బారులుతీరిన ఓటర్లు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండలంలో ఎలాంటి ఘర్షణలు లేకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 82.00 పోలింగ్ జరిగింది. ఉదయం 6 గంటలకే మహిళలు యువ ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. పట్టణంలోని ఆర్.సి.యం స్కూల్, హై స్కూల్ కొన్నిపోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు మొరాయించడంతో రెండు గంటలు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. మండలంలోఉదయం 9 గంటల వరకు పోలింగ్ మందకోడిగా సాగిన తరువాత ఓ మోస్తరుగా పోలింగ్ పక్రియ సాగింది. చాగలమరి పట్టణంలోని ఆర్ సి ఎం స్కూల్ లోని బూతు నెంబర్ 210,217,228 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మోరాయించడంతో దాదాపు రెండు గంటలుఆలస్యం పోలింగ్ ప్రారంభమయింది. మరి కొన్ని పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు సరిగా లేక ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.పోలింగ్ కేంద్రాలకు చంటిపిల్లలతో ఓటు వేయడానికి వచ్చిన మహిళలు, వృద్ధులు కనీసం త్రాగడానికి నీళ్లు లేక నీళ్ల క్యాన్ లు ఉన్న త్రాగటానికి గ్లాసులు లేకపోవడం, చాగలమర్రి మండల కేంద్రంలోని 228,229,217, పోలింగ్ కేంద్రం ఇరుకుగా ఉండటంతో ఏర్పడటంతో ఓటు వేయడానికి వచ్చిన మహిళలు నరక యాతన అనుభవించారు.. కనీసం పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు లేకపోవటంతో ఉక్కపోతతో ఓటర్లు అల్లాడిపోయారు. పోలింగ్ సమయం ముగిసిన తర్వాత కూడా ఆర్సిఎం స్కూల్ నందు 228,217,229 పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు బారులు తీరారు. 6 గంటల లోపు పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న ఓటర్ల అందరికీ ఓటు హక్కు కల్పించేందుకు అధికారులు అనుమతి ఇచ్చారు. మండలంలో అత్యధిక శాతం యువ ఓటర్లు ఉత్సాహంతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని గ్రామ పంచాయతీలలోని పోలింగ్ కేంద్రాలలో చెదురు మొదలు సంఘటన మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. సాయంత్రం ఏడు గంటల సమయానికి 82% పోలింగ్ జరగగా స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో (బాలికలు) రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్, షేక్ బాబూలాల్, రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్ గౌసియా బేగం, కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్లి లైన్ లో నిలుచున్నారు. నీతో ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని టిడిపి నాయకుల లో వదంతులు రాగా, ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ పోలింగ్ కేంద్ర వద్దకు చేరుకొని దాదాపు గంటపాటు పోలింగ్ కేంద్రం వద్దనే నిలిచి బాబూలాల్ ఫోటోలను ప్రభావితం చేస్తున్నారని పోలీస్ అధికారి ఆమె వాగ్వాదానికి దిగారు. బాబూలాల్ కుటుంబ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని సంబంధిత అధికారులు విన్నవించినప్పటికిని టిడిపి అభ్యర్థి భూమా అఖిల ప్రియ, నాయకులు బాబూలాల్ కుటుంబ సభ్యులు ఓటు వేసేంతవరకు అక్కడే ఉండడం కొసమెరుపు ఓటు హక్కును వినియోగించుకున్న తర్వాత స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, ఆర్సిఎం ఎలిమెంటరీ పాఠశాల పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. సమయం ఎక్కువైనప్పటికిని ఓటర్లు బార్లు తిరిగి నిలబడ్డారు. మండలంలో చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎలాంటి సంఘటనలు జరగకుండా ఆళ్లగడ్డ డి.ఎస్.పి, శరబుద్దిన్, సిఐ హనుమంత నాయక్ ఆదేశాల మేరకు ఎస్సై రమణయ్య బందోబస్తు నిర్వహించి ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా చూడడం జరిగింది.అనంతరం భూమా అఖిలప్రియ విలేకరులతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గం లో భారీ మెజార్టీతో గెలవబోతున్నామని స్పష్టం చేశారు.

సూర్య



# ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు



ఓటు హక్కు వినియోగించుకుంటున్న టీజీ వెంకటేష్



ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి



ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ జి.సృజన

**కర్నూలు స్పోర్ట్స్/ క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కుటుంబ సమేతంగా ఎన్.ఆర్.పేటలో శ్రీలక్ష్మి పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇదే పోలింగ్ కేంద్రంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ భరత్ ఓటును వేశారు. కొత్తపేటలోని పోలింగ్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి లక్కీటు రాంపుల్లయ్య యాదవ్ తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. వైకాపా కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ఎఎండి.ఇంతి యాజ్ నగరంలోని సెయింట్ జోసెఫ్ పోలింగ్‌కేంద్రంలో ఓటు హక్కును వినియోగించు కున్నారు. జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ జి.సృజన ఇందిరాగాంధీ స్మారక మున్సిపల్‌పాఠశాలలో ఓటును వేశారు. జేసీ నారపురెడ్డి మౌర్య తన భర్తతో కలిసి సిల్వర్ జూబ్లీ కళాశాల పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. బండిమెట్టకు చెందిన 102 ఏళ్ల అయేషాబీ అనే వృద్ధురాలు ఓటు వేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో పాణ్యం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితారెడ్డి ఓటు వేశారు. సీపీఎం పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్‌దేశాయ్ తన ఓటును ఖడక్‌పూర పోలింగ్ కేంద్రంలో సతీమణితో కలిసి ఓటు వేశారు. మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ఎస్టీబీసీ కళాశాలలో తన ఓటు హక్కును వినియోగించుకోగా, ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ నగరంలోని 1వవార్డులోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఆర్డీవో శేషిరెడ్డి నగరంలోని కేశవరెడ్డి పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ఓటు వేసేందుకు క్యూలైన్‌లో నిల్చున్న ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్



కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న ఇంతియాజ్



ఓటు హక్కు వినియోగించుకున్న జేసీ దంపతులు



ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ కమిషనర్



ఓటు హక్కు వినియోగించుకున్న టీజీ భరత్



ఓటు వేసినట్లు చూపిస్తున్న రాంపుల్లయ్యయాదవ్



102ఏళ్ల వృద్ధురాలు ఓటు వినియోగించుకొని వస్తున్న దృశ్యం



ఓటు వేసేందుకు తరలివచ్చిన దివ్యాంగులు



ఓటు వేసేందుకు తరలివచ్చిన దివ్యాంగులు



ఓటు వేసేందుకు తరలివచ్చిన దివ్యాంగులు



ఓటు వేసేందుకు తరలివచ్చిన దివ్యాంగులు

### ఓటు హక్కు వినియోగించుకున్న

## కర్నూలు రేంజ్ డీఐజీ, కర్నూలు ఎస్పీ



**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా కేంద్రంలోని బి.క్యాంపు సిల్వర్‌జూబ్లీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్‌కేంద్రంలో సోమవారం కర్నూలు రేంజ్ డీఐజీ సి.హెచ్.విజయరావు తన సతీమణితో కలిసి ఓటు వేశారు. అలాగే విధంగా నగరంలోని కొత్తపేట సెయింట్ జోసెఫ్ విద్యాలయంలో ఏర్పాటు చసిన పోలింగ్ కేంద్రంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ తన సతీమణితో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయన్నారు. జిల్లా పరిధిలో ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.



# కొత్తపల్లిలో 84 శాతం ఓటింగ్ నమోదు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు కొత్తపల్లి మండలంలో హోరాహోరీగా సోమవారం జరిగాయి. మండలంలోని 12 గ్రామ పంచాయితీలలో 37 పోలింగ్ కేంద్రాలలో 84 శాతం ఓటింగ్ నమోదు శాతం అయినట్లు తహశీల్దార్ తిరుపతయ్య తెలిపారు. మండలంలో సింగరాజు పల్లి, ఎదురుపాడు, ఎర్రమఠం గ్రామాలలో ఉదయం ఈవీఎంలు పనిచేయక పోవడంతో గంట ఆలస్యంగా ఓటింగ్ ప్రారంభమైంది. దీంతో ఉదయం నుంచే ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఈవీఎంలు సక్రమంగా పనిచేయక పోవడంతో ఆయా గ్రామాలలో రాత్రి వరకు పోలింగ్ నమోదు చేశారు. మండలంలోని దుద్యాల గ్రామంలో హోరాహోరీగా ఎన్నికలు జరిగాయి. పోలీసులు బందోబస్తు నడుమ ఎన్నికలను నిర్వహించారు. మిగిలిన అన్ని గ్రామాలలో ఈ సార్వత్రిక ఎన్నికలు చిన్న చిన్న సంఘటనలు మినహా ప్రశాంతంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పోలింగ్ సిబ్బంది, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



క్యూలైన్లలో వేచివున్న ఓటర్లు

# మూడవసారి గెలవబోతున్నాం

## ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి అండగా నిలిచారు

## మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్ :** జూన్ 4వ తేది వెలువడే ఎన్నికల ఫలితాలలో రెండవ సారి రాష్ట్రంలో వైయస్‌ఆర్ పార్టీ, డోన్ నియోజకవర్గంలో మూడవ సారి తాను గెలవబోతున్నామని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి మరోసారి పట్టం కట్టబోతున్నారని, ఇప్పటికే రాష్ట్రం మొత్తం నమోదైన పోలింగ్ అందుకు నిదర్శనమన్నారు. అలాగే డోన్ నియోజకవర్గ ప్రజలు సైతం తనను మూడవ సారి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ఓటు వేయడానికి తరలిరావడం ఓటు శాతం పెరగడమే అందుకు కారణమన్నారు. ఇక రాబోయేది మన ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

### ఓడిపోతామన్న భయంతోనే మాపై ఆరోపణలు హాస్యాస్పదం

ఓడిపోతున్నామన్న భయంతోనే మాపై కూటమి నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని, డోన్ నియోజకవర్గ ప్రజలను పట్టించుకోకుండా కొన్ని ఏళ్ళుగా నమ్మిన ప్రజలను వదిలిపెట్టి మీ సొంత గ్రామాలకే పరిమితం అయ్యి, ఇప్పుడు వచ్చి మేము అండగా ఉంటాం అంటే నియోజకవర్గ ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ఓడిపోతామనే భయంతో, ఏమి మాట్లాడాలో తెలియక అనవసరంగా మాపై ఆరోపణలు చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా, ఎప్పటికైనా నమ్మిన ప్రజలను మోసం చేస్తారో, నమ్మితే ఏ విధంగా గుండెల్లో పెట్టుకుంటారో తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు. అదేవిధంగా ఓటు హక్కును వినియోగించుకోవడానికి అధిక సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చిన ఓటరు మహాశయులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.